---

పల్లవి: ఆ దేవుడు మనిషిగ పుట్టాలిరా ఈ మనుషుల భరతం పట్టాలిరా|2|

మనిషై పుడితే మలినం సోకి మనలో ఒకడుగా మారిపోవురా|2|పల్లవి||

ధాన్యం చాటుగా దాచే వాళ్ళను దబాయించి బయటేస్తాడోయ్

తిండి కరువు తీరుస్తాడోయ్

ప్రజాసహాయ ఉండకపోతే అతడు మాత్రంఏం జేస్తాడు

ఆకలేట్ల తీరుస్తాడు తీరుస్తాడు ||పల్లవి||

పాతిపెట్టిన బ్లాకు డబ్బును వరసపెట్టి కక్కిస్తాడోయ్ తొక్కిపెట్టి సాగదీస్తాడోయ్

గుళ్ళు గోపురాలు కట్టిన వాళ్ళను కొంత జాలిగా చూస్తాడోయ్

వీలుంటే టైమిస్తాడు.. టైమిస్తాడు...||పల్లవి||

లంచాలను భోంచేసే వాళ్ళను రచ్చలోనికీడుస్తాడు

చెవులుబట్టి సాగదీస్తాడోయ్

సరైన సాక్ష్యం చెప్పకపోతే ఋజువేలాగా చేస్తాడు

నిజమెలా నిరూపిస్తాడు ||పల్లవి||

దేవుడు మనిషిగా పుట్టీ కూడా ఏమి చేయలేడంటావా ఈ మాటే వినమంటావా

దేవుడుగాదా దేవదేవుడు మనిషై చేసే దింతేనోయ్

ఈ కలికాలం మారాలోయ్ మారాలోయ్

కాలంరా కలికాలంరా ఈ లోకమంత ఇంద్రజాలంరా

మనిషిగ పుడితే దేవుడు కూడా మైలబడేటీ కాలంరా ----

www.teluguluyrics.org